క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీ నేతకు ఎమ్మెల్యే పరామర్శ



వైఎస్సార్‌సీపీ నేత తుట్టా వెంకట అప్పారావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి రాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ

మునగపాక : అరబుపాలెం వైఎస్సార్‌సీపీ నేత తుట్టా వెంకట అప్పారావును సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ పరామర్శించారు. వెంకటప్పారావు సతీమణి నూకరత్నం ఇటీవల మరణించారు. దీంతో వెంకటప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించి నూకరత్నం మృతికి సంతాపం తెలిపారు. ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, సచివాలయ మండల కన్వీనర్ గణేష్, ఎంపీటీసీ బుజ్జి తదితరులు ఎమ్మెల్యే వెంట పాల్గొన్నారు.

పాటిపల్లిలో ఉపాధి పనులు ప్రారంభం



పాటిపల్లిలో ఉపాధిహామీ పథకం పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ కృష్ణవేణి

మునగపాక : ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాటిపల్లి సర్పంచ్ ఆడారి కృష్ణవేణి పిలుపునిచ్చారు. మండలంలోని పాటిపల్లిలో సోమవారం 2023-24 సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వలస కూలీలను నివారించేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు. అలాగే పనిచేసే కూలీలకు సకాలంలో వేతనాలు అందుతాయన్నారు. అర్హులైన నిరుపేదలకు జాబ్‌కార్డులు అందజేస్తామన్నారు. గ్రామాల్లో రహదారులు, కాలువలు, చెరువుల అభివృద్ధికి ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సచివాలయ కన్వీనర్లు సరిసా శ్రీనివాసరావు, భీశెట్టి ధనశ్రీను, వైఎస్సార్‌సీపీ నేత ఆడారి త్రిమూర్తులు, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డి గోవింద కార్యక్రమంలో పాల్గొన్నారు.

కారకర్తలు సైనికుల్లా పనిచేయాలి



పార్టీ బ్రోచర్లు, స్టిక్కర్లు అందిస్తున్న ఎంపీపీ లోవలక్ష్మి, పార్టీ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు

ఎస్.రాయవరం : గ్రామస్థాయిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఎంపీపీ కోన లోవలక్ష్మి అన్నారు. పార్టీ నుంచి వచ్చి స్టిక్కర్లు, బ్రోచర్లు గ్రామాల వారిగా ఆయా గ్రామ సర్పంచ్‌లకు , కన్వీనర్లకు అందించారు. కార్యక్రమంలో వైఎసార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, సర్పంచ్ ధూళి శ్రీనుబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొంతిన సత్యనారాయణ, గరగా శ్రీనువాసరావు , మాజీ సర్పంచ్‌లు వెదుళ్ల బంగారి,ఎంపీటీసీ బాలం సూరిబాబు పాల్గొన్నారు.

వేసవిలో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి



తోటాడలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందిస్తున్న అనిల్‌కుమార్

మునగపాక : ప్రతి ఒక్కరూ ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని తోటాడ సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. తోటాడ ఉపకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ సేవలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ సేవలు అన్ని వర్గాల ప్రజలకు అందుతున్నాయన్నారు. వైద్యాధి కారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసు కోవాలన్నారు.

భగ భగ 'మండే' సూరీడు

కోటవురట్ల: 'మండే' సూరీడు ధాటికి జనం అల్లాడిపోయారు. నిప్పులు చెరగడంతో వడగాల్పులు వీచాయి. దాంతో రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఉదయం 10 గంటల నుంచే భానుడు చెలరేగిపోయాడు. సాయంత్రం 5 గంటలైనా వడగాల్పులు వీడలేదు. 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడంతో జనం ఇళ్లకే పరిమితమయ్యారు.

నాలుగేళ్లలో నలభై ఏళ్ల అభివృద్ధి



ఈదటంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో కన్వీనర్లు



చోడపల్లిలో నాయకులు, కన్వీనర్లు, వలంటీర్లతో సమీక్ష



ఉమ్మలాడలో మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమంలో మిస్డ్ కాల్ ఇస్తున్న సచివాలయ కన్వీనర్ శంకర్

- ముమ్మరంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం
- ఇంటింటా 'మా నమ్మకం నువ్వే జగన్' నినాదం



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లతో 14వ వార్డు యువత

యలమంచిలి : గత టీడీపీ పాలనలో వర్గ పోరుతో పట్టణంలో అభివృద్ధి కుంటుపడిందని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి జరుగుతోందని మున్సిపల్ వైస్ చైర్మన్ అర్రెపు గుప్తా , వార్డు కౌన్సిలర్లు పిల్లా కనకమణి, సయ్యద్ బీబీ అభిప్రాయపడ్డారు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వారంతా సోమవారం సాయంత్రం 14వ వార్డులో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో చేపట్టిన ప్రచారంలో ప్రజలకు తెలియజేశారు. ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను అతికించి ప్రభుత్వంపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. పలువురు యువతీ యువకులు మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను చూపుతూ తమ మద్దతును తెలియజేసారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల గురించి ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. పిల్లా త్రినాథ్, కన్వీనర్ దొడ్డి వెంకటేష్ ,సుందరపు బాబ్జీ, కలిగట్ల నాగేశ్వరరావు, కందికుప్ప గోవిందరావు, గృహసారధులు, పార్టీ స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

రాంబిల్లి: మండలంలో పలు గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మండలంలో 17 సచివాలయాల పరిధిలో గల గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లతో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమం కోసం రూపొందించిన ప్రశ్నలను అడిగి జవాబులను నమోదు చేస్తున్నారు. అనంతరం ఫోన్, ఇంటికి అంటించుకునే స్టిక్కర్లను అందజేశారు.

పథకాలపై లబ్ధిదారుల్లో పూర్తి సంతృప్తి

పాయకరావుపేట : మండలంలో గల ఆయా గ్రామాల్లో నాయకులు, సచివాలయ కన్వీనర్లు గడప గడపకు సంక్షేమ పథకాల అమలు తీరు పై ప్రచారం నిర్వహిస్తున్నారు. జగనన్నే మా భవిష్యత్తు.. జగనన్నే మా నమ్మకం అనే నినాదంతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల్లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెడుతున్న పథకాలు, అవి అమలు చేస్తున్న తీరుపై ప్రజలకు వివరిస్తున్నారు. పథకాలు పొందుతున్న లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకుంటున్నారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలో గల పెదరాంభద్రపురం, ఈదటం, పాల్మన్‌పేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న, అమలు చేస్తున్న, లబ్ధి పొందుతున్న పథకాలపై లబ్దిదారు అభిప్రాయాలు తెలుసుకున్నారు. పథకాలు అమలు తీరు సంతృప్తికరంగా వుందంటూ ప్రతి లబ్దిదారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. లబ్ధిదారుల అనుమతితో, ఇంటి యజమాని అనుమతితో జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోతో వున్న స్టిక్కరును డోర్‌కి అతికిస్తున్నారు. అనంతరం ప్రకటించిన ఫోన్ నంబర్‌కు ఆయా పథకాలు పొందుతున్న లబ్దిదారులు మిస్డ్ కాల్ ఇస్తున్నారు. ప్రతి ఒక్కరూ పథకాల పట్ల పూర్తి సంతోషం వ్యక్తం చేస్తూ మరలా జగన్ మోహన్ రెడ్డే ముఖ్యమంత్రి కావాలని అందరూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మండల కన్వీనర్ బొలిశెట్టి శ్రీను, నాయకులు గంపల సత్యనారాయణ, త్రిపర్ణ సత్యనారాయణ, త్రిపర్ణ శ్రీను, తెరపల్లి చంటిబాబు, గారా చక్రవర్తి పాల్గొన్నారు.

మా నమ్మకం నువ్వే జగన్‌పై సమీక్ష

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని చోడపల్లి సచివాలయం పరిధిలోని మోసయ్యపేట, రామన్నపాలెం పంచాయితీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లతో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని చర్చించారు. మండల వైఎస్సార్ సీపీ నాయకులు కోన లచ్చన్నాయుడు, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు నర్మాల కుమార్, రాజాన విజయ్, పంచదార్ల పైడిరాజు, గండిబోయిన భాను వెంకట్, ఎంపీటీసీ లాలం శ్రీను, ధర్మారెడ్డి నాయుడు, కొమ్మోజు ఈశ్వరరావు, వడిశెల నాగేశ్వరరావు, అనసూరి రమణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

మునగపాక: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని ఉమ్మలాడ సచివాలయ కన్వీనర్ మొల్లేటి శంకర్ అన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా ఉమ్మలాడలో సోమవారం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే 5 ప్రశ్నలతో కూడిన సమాధానాలు నమోదు చేశారు. ఇంటి యజమానుల సమ్మతంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్లను అంటించడంతో పాటు జగన్‌మోహన్‌రెడ్డి మరలా సీఎం కావాలంటూ మిస్డ్ కాల్ ఇప్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణవేణి నారాయణరావు, గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాసరావు, గృహ సారథులు మద్దాల గణేష్, కోడి రాజు, మందా శ్రావణి, లక్ష్మీకాంతం, రాపేటి శ్రీను, దొమ్మేసి జగ్గారావు, ఏడిది భాస్కరరావు పాల్గొన్నారు.



వాడనర్సాపురంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం



పట్టణంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, పార్టీ నేతలు

జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం



మామిడివాడలో జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం

రాంబిల్లి : వైఎస్సార్ ఆసరా పథకంతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మామిడివాడ సర్పంచ్ ఎం .అప్పలనర్స, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నెట్టిం సత్యనారాయణ అన్నారు. మామిడివాడలో సోమవారం వైఎస్సార్ ఆసరా కార్యక్రమాన్ని నిర్వహించి జగనన్న చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ ఎం .రాఘవేంద్ర, రత్నకుమారి, జి.పద్మ పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో పొంచి ఉన్న ప్రమాదం



ఇందేశమ్మవాక ఘాట్‌రోడ్డులో కూలుతున్న రక్షణ గోడ

కోటవురట్ల : ఇందేశమ్మవాక ఘాట్‌రోడ్డులో ప్రమాదం పొంచి చూస్తోంది. సుమారు కిలోమీటరు పొడవున్న ఈ ఘాట్‌రోడ్డుపై రక్షణ గోడ పూర్తిగా శిథిలమైంది. చాలా చోట్ల కూలిపోయింది. సరిగ్గా మలుపు వద్ద రోడ్డు కూడా నదిలోకి జారిపోయింది. దాంతో ఆర్‌అండ్‌బీ శాఖాధికారులు తాత్కాలికంగా చిన్న గోడ నిర్మించారు. అది కూడా ప్రస్తుతం కూలిపోతోంది. ఏమాత్రం ఆదమరుపుగా ప్రయాణించినా సుమారు 25 అడుగుల లోతులో ఉన్న వరాహనదిలో పడి మృత్యువాత పడడం ఖాయం. అసలే ఇరుకు రోడ్డు కావడంతో వాహనాలు తప్పించే క్రమంలో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఘాట్ రోడ్డు కూడా పెద్ద పెద్ద గోతులు పడింది. అపుడప్పుడు కొండపై నుంచి బండరాళ్లు జారిపడుతున్నాయి. వాస్తవానికి ఈ ఘాట్‌రోడ్డును విస్తరించాల్సి ఉన్నా ఆచరణకు నోచుకోలేదు. బ్రిటిష్ పాలకులు నిర్మించిన ఘాట్‌రోడ్డే నేటికీ దిక్కయింది. వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. దాంతో తరచూ ట్రాఫిక్ సమస్య వస్తోంది. ఈ పరిస్థితుల్లో ఘాట్‌రోడ్డును విస్తరించి రక్షణ గోడ నిర్మించాల్సి ఉంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

అవినీతికి తావులేకుండా ఉపాధి పనులు



మాట్లాడుతున్న యలమంచిలి ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

మునగపాక : ఉపాధిహామీ పథకం అమలులో నియోజకవర్గంలోనే మునగపాక మండలం టాప్‌గా నిలిచిందని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. మునగపాక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం మధ్యాహ్నం ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన పనులకు సంబంధించి నివేదికను సంబంధిత అధికారులు చదివి వినిపించారు. అనంతరం రమణమూర్తిరాజు మాట్లాడుతూ అవినీతికి ఆస్కారం లేకుండా మునగపాక మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పనులు జరగడం అభినందనీయమన్నారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయం చేసుకుంటూ అభివృద్ధికి సహకరించుకోవాలన్నారు.రహదారులు, చెరువులు, కాలువలు ఈ పథకం ద్వారా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సాధారణంగా సోషల్ ఆడిట్‌కు సంబంధించి ఎక్కడా ఎమ్మెల్యేలు హాజరయ్యే దాఖలాలు ఉండవని అయితే తన నియోజకవర్గంలో మాత్రం తాను సోషల్ ఆడిట్‌లో పాల్గొంటూ గ్రామాల్లో ఎక్కడైనా తప్పులు జరిగినట్లనిపిస్తే అక్కడికక్కడే తగు చర్యలు తీసుకుంటానన్నారు. ఏపీవో ఎరకయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డుమా పీడీ సందీప్, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, మార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి అప్పారావు, వైస్ ఎంపీపీ బోజా లక్ష్మి శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ పొలిమేర గణేష్, ఎంపీడీవో రవికుమార్, మండల ఇంజినీరింగ్ అధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

వీఆర్‌పీలు, వలంటీర్లు బాధ్యతగా పనిచేయాలి

- ఎమ్మెల్యే బాబూరావు
- కొత్తవారికి నియామక పత్రాలు



వలంటీర్లకు, వీఆర్పీలకు నియామక పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి : మండలంలో పలు గ్రామాల్లో కొత్తగా నియమితులైన గ్రామ వలంటీర్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్లు(వీఆర్‌పీ)బాధ్యతగా పనిచేయాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కొత్తగా నియమితులైన వారందరికి బాబూరావు చేతుల మీదుగా సోమవారం నియామక పత్రాలు అందజేశారు. నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లులో 2, అమలాపురంలో 1, డొంకాడలో 1, బోదిగల్లంలో ఒక వలంటీర్‌ను ఇటీవల ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేశారు. ముకుందరాజుపేటలో ఒకటి, దోసలపాడులో ఒకటి, నెల్లపూడిలో ఒకటి, జి జేపురంలో ఒకటి వీఆర్‌పీ పోస్టులను భర్తీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి కళ్లు చెవులు మాదిరిగా వలంటీర్లు సేవలందిస్తున్నారన్నారు. వలంటీర్ల వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం, పింఛన్లను ప్రతి నెలా ఒకటో తేదీనే అవ్వాతాతల ఇళ్ల వద్దకు తీసుకెళ్లి అందజేస్తున్నారన్నారు. ఇక ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా ఎంపికైన వారు కూడా జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలన్నారు. కొత్తగా నియమితులైన వారు తమ బాధ్యతలను విధులను సక్రమంగా నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామరాజు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో ఈశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు యలమంచిలి తాతబాబు, ఎంపీటీసీ పక్కుర్తి రమణ, పార్టీ సీనియర్ నాయకులు శీరం నర్సింహమూర్తి, సూరాకాసుల గోవిందు, బొల్లంబాబ్జి, గొర్ల బాబూరావు, అల్లు రమణ, వియ్యపు శ్రీను, ఎరిపల్లి ముసలయ్య పాల్గొన్నారు.

'సేవా' పురస్కారాలకు ఎంపిక : వలంటీర్లు చేసిన సేవలకు గాను మండలంలో 398 మంది వలంటీర్లను పురస్కారాలకు ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మెల్యే బాబూరావు తెలిపారు. సేవా మిత్ర కింద 392 మంది (రూ.10వేలు) సేవా రత్న 5 (రూ.20వేలు) సేవా వజ్ర 1 (రూ.30వేలు) ఎంపికయ్యారన్నారు. ఈనెల 14వ తేదీన వీరందరికీ సన్మానం చేయడం జరుగుతుందన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న పాలన



గడపగడపకు మన ప్రభుత్వం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జగనన్న పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. లాలంకోడూరు సచివాలయం పరిధిలో గల పెదయాతపాలెం, సీతపాలెం, ఎరకన్నపాలెం, చాటిమెట్ట గ్రామాల్లో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ఆయా గ్రామంలో వున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ భాగ్యవతి, ఎంపీడీవో కె.ఎస్.కొండలరావు ఇతర శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ శిరీషశ్రీనుబాబు, ఉడ్పీటీసీ ధూళి నాగరాజు, సర్పంచ్ లాలం రమణమూర్తి, వైస్ ఎంపీపీ నర్సింగరావు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, మండల సచివాలయ కన్వీనర్‌రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు డీఎస్ఎన్ రాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడప గడపకు

మునగపాక : ఈ నెల 12 నుంచి నాగులాపల్లిలో జరగనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు కోరారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను ఆయన సోమవారం ఆవిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం దోహదపడుతుందన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఇంటింటికీ వెళ్లే అవకాశం దొరుకుతుందన్నారు. నాగులాపల్లిలో 12 నుంచి 18 వరకు జరగనున్న కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, వైఎస్సార్‌సీపీ నేతలు బొడ్డేడ బుజ్జి, బొద్దపు శ్రీరామమూర్తి, కాండ్రేగుల జగన్, పెంటకోట జ్యోతి పాల్గొన్నారు.

టీడీపీకి దమ్ముంటే మేనిఫెస్టో బయట పెట్టాలి

- ఎమ్మెల్యే బాబూరావు



విలేకర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి : ప్రతిపక్షాలకు ఓట్లు అడిగే హక్కులేదని పాయకరావుపేట ఎమ్మెల్యే, అసెంబ్లీ ఎస్సీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబూరావు అన్నారు. సోమవారం ఆయన అడ్డురోడ్డులో విలేకర్లతో మాట్లాడుతూ కేవలం రాజకీయాలు చేయడం, సంక్షేమ పథకాలను అడ్డుకోవడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్నాయన్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమ విప్లవం కొనసాగుతోందన్నారు. దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా బటన్ నొక్కి రూ.2.40 లక్షల కోట్లు జగనన్న ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఎన్నికల్లో ప్రకటించిన హామీలను 98 శాతం నెరవేర్చిన చరిత్ర కలిగిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. చంద్రబాబునాయుడు తన మేనిఫెస్టోను పట్టుకుని ప్రజల్లోకి రావాలని సవాల్ విసిరారు. జగనన్నే మా భరోసా అనే కార్యక్రమం మా పార్టీ తరపున ధైర్యంగా చేయగలుతున్నామన్నారు. ఏం చేసారని జగనన్నే మా భరోసా అంటూ గ్రామాల్లోకి వెళ్తున్నారని మాజీ ఎమ్మెల్యే వంగల పూడి అనిత ప్రశ్నించడం సిగ్గుచేటన్నారు. ఏం చేసామో చెప్పుకోవడానికి మా వద్ద వందలకొద్ది ఉన్నాయి.. మీ వద్ద ఏమున్నాయో పట్టుకుని ప్రజల్లోకి రావాలన్నారు. ప్రజలే సమాధానం చెప్తారన్నారు. లబ్ధిదారులే మా పక్షాన ప్రతిపక్షాల సవాళ్లు స్వీకరించి తగిన గుణపాఠం చెప్తారన్నారు. ప్రతి గడపలోను జగనన్న ప్రభుత్వం వల్ల లబ్ధి పొందిన వారున్నారన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వరరావు, అద్దేపల్లి నూకినాయుడు సర్పంచ్ మల్లే లోవరాజు, ఆఫ్కాబ్ వైస్ చైర్మన్ మాతా గురునాథరావు, రాజా రమేష్ పాల్గొన్నారు.

మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని దీవించండి



పెదగుమ్ములూరులో పైపులైను పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు


ఎస్.రాయవరం : గత ప్రభుత్వా లతో పోలిస్తే జగనన్న పాలన, ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు బాగున్నాయా.. అని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు లబ్ధిదారులను ఆరా తీశారు. రామయ్యపట్నం గ్రామంలో జగనన్నే మాభవిష్యత్ మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుకున్న తీరుపై తెలుసుకున్నారు. అన్ని ప్రశ్నలకు గృహిణుల నుంచి సానుకూల సమాధానాలు రావడంతో ఆయా ఇళ్లకు సీఎం స్టిక్కర్ అతికించి మరోమారు జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండలశాఖ అధ్యక్షుడు కొణతాల శ్రీనివాసరావు, ఎస్.రాయవరం, పెనుగొల్లు పీఏసీఎస్ అధ్యక్షుడు అల్లాడ నాగరాజు, హనుమంతరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు పెద ఈశ్వరరావు,నూకునాయుడు, సత్తిబాబు, మైలారు శ్రీనివాసరావు, చల్లపల్లి సత్యనారాయణ, బుచ్చిబాబు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సురక్షిత నీరు అందివ్వడమే ధ్యేయం

ఎస్.రాయవరం : ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు ఇవ్వాలనే ఉద్దేశంతో పాయకరావుపేట నియోజకవర్గంలో భారీ ప్రాజెక్టు నిధులు కేటాయిపంపు చేశామని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. పెదగుమ్ములూరు గ్రామంలో రూ.1.69 కోట్లతో పైపులైను పనులు ప్రారంభించారు. గ్రామాల్లో దశాబ్దాలుగా తాగునీరు సమస్య పట్టి పీడిస్తోందని దానికి అధిగమించేందుకు గ్రామాల్లో కోట్లాది రూపాయలు కేటాయించి పైపులైను ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ పనులు పూర్తయితే ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు సరఫరా అవుతుందన్నారు. ఈ పైపులైను ఏర్పాటుతో ప్రతి ఇంటికి ఉచితంగా కుళాయి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్రమూర్తి, సర్పంచ్ నాగరత్నం, ఎంపీటీసీ వెంకటలక్ష్మి వైఎస్సార్‌సీపీ నాయకులు మణిరాజు, సీతారామరాజు, మామిడి చంటి, పోలిశెట్టి పెద ఈశ్వరరావు, భాషా, సర్పంచ్‌లు లోవరాజు, వెంకటరమణ, కన్వీనర్ భవానీ, తులుపులు పాల్గొన్నారు.

తాళ్లమాంబ జాతరకు వేళాయె..

- నాలుగు గ్రామాల్లో భారీ ఏర్పాట్లు



యలమంచిలి : తాళ్లమాంబ అమ్మవారి జాతరకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. మండలంలోని పురుషోత్తపురం, కొత్తలి, పోతురెడ్డిపాలెం, రుక్మిణీపురం గ్రామాల్లో తాళ్లమాంబ అమ్మవారి జాతరను ప్రతి ఏటా నిర్వహిస్తుంటారు. మంగళవారం ఈ నాలుగు గ్రామాల్లో అమ్మవారి పండగను సంప్రదాయబద్ధంగా జరపడానికి ఉత్సవ కమిటీలు సకల ఏర్పాట్లు చేపడుతున్నారు. ప్రధానంగా పురుషోత్తపురం గ్రామంలో దేవదాయ, ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో పండగను వైభవంగా నిర్వహించడానికి ఈవో సాంబశివరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాజాన శేషుల పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. జాతరలో భాగంగా 11 రోజులు అమ్మవారి ఘటాన్ని ఊరేగింపుగా ఇంటింటికీ తిప్పుతారు. 11 రోజుల అనంతరం మంగళవారం అమ్మవారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు వస్తారు. భక్తుల తాకిడి దృష్ట్యా వారికి అసౌకర్యం కలగకుండా ఆలయాల వద్ద బారికేడ్లతో తాత్కాలికంగా క్యూ లైన్లు కట్టారు. భక్తులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూస్తున్నారు. జాతరలో భాగంగా నాలుగు గ్రామాల్లో సోమవారం అమ్మవారి ఊయల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్కలతో ఊయలను కట్టి మొదట అమ్మవారి ఘటాన్ని ఊపారు. ఈ సంబరం చూడడానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చారు. అమ్మవారి ఆలయాలు, ప్రాంగణాలు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. జాతరకు యలమంచిలి రూరల్ ఎస్ఐ సన్నిబాబు నేతృత్వంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసారు.

లాలంకోడూరులో నేడు గడపగడపకు..

రాంబిల్లి : లాలంకోడూరులో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ శిరీషశ్రీనుబాబు కోరారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలని నిరసన

మునగపాక : విద్యుత్ చార్జీలు తగ్గించాలని కోరుతూ మునగపాక విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సోమవారం టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగా రు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలను పెంచడం ద్వారా పేద వర్గాలపై ప్రభావం పడుతుందన్నారు. ఎన్నికల హామీల ను అమలు చేయాలన్నారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించేవరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు. అనంతరం ఏఈ గోపికి వినతి అందజేశారు.

పాలిసెట్‌కు ఉచిత శిక్షణ

అనకాపల్లిటౌన్: స్పందించే హృదయం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు ఈ నెల 18 నుంచి మునగపాక హైస్కూల్లో పాలిసెట్-23కు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు తమ్మిరాజు ఒక ప్రకటనలో తెలిపారు.